హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10-05-2025 సమయం 07.20 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వద్ద బారాముల్లా నుండి భుజ్ వరకు పాకిస్తాన్ 26 చోట్ల డ్రోన్లు ప్రయోగించింది.

2. పాకిస్తాన్ తాను చేసిన దాడులను తిరస్కరించడం వారి ద్వంద్వ వైఖరికి మరో ఉదాహరణ అని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు.

3. దేశంలో అన్ని బ్యాంకులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని , ఏదైనా సంఘటన, సంక్షోభం జరిగితే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదేశించారు.

4. ఈనెల 14 వరకు ఉత్తర , పశ్చిమ భారతదేశంలోని 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ప్రకటించింది.

**DRONES PAKISTAN**

అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వద్ద ఉన్న బారాముల్లా నుండి భుజ్ వరకు పాకిస్తాన్ 26 చోట్ల డ్రోన్ల తో దాడి చేసింది . వీటి ని పౌర , సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించింది. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్, లఖి నాలా లలో ఆ డ్రోన్లతో దాడి చేసిందని రక్షణ వర్గాలు తెలియజేశాయి. కాగా, భారత సాయుధ దళాలు ప్రజలకు పలు

హెచ్చరికలు చేస్తున్నారు. పాకిస్తాన్ వైమానిక, డ్రోన్ల బెదిరింపులన్నింటినీ ట్రాక్ చేసి వాటిని ధ్వంసం చేయడానికి కౌంటర్-డ్రోన్ లను మన దేశం ప్రయోగిస్తోంది. సాయుధ దళాలు పరిస్థితి నిశితంగా, నిరంతరం నిఘా తో గమనిస్తున్నారు. అవసరమైన చోట సత్వర చర్యలు తీసుకుంటున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే పౌరులు ఇంటి లోపలే ఉండాలని , అనవసరంగా బయటికు వెళ్లరాదని , స్థానిక అధికారులు జారీ చేసిన భద్రతా సూచనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని , అప్రమత్తతంగా ఉండాలని, ముందు జాగ్రత్త లు పాటించాలని సాయుధ దళాలు కోరాయి . పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, అమృత్‌సర్, పఠాన్‌కోట్‌తో సహా సరిహద్దు జిల్లాలపై దాడి కి పాకిస్తాన్ తమ సాయుధ డ్రోన్‌లు ప్రయో గించిందని మా విలేకరి తెలియజేస్తున్నారు. అయితే భారత రక్షణ దళాలు ఆ ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టా యి. కాగా, పాకిస్తాన్ డ్రోన్ల దాడిలో ఫిరోజ్‌పూర్‌లో, ఒక ఇల్లు దెబ్బతి నగా, దాడి కారణంగా ఒక కుటుంబంలో ముగ్గురు గాయపడ్డారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

NSD

**MEA - VIKRAM MISRI:**

పాకిస్తాన్ తాను చేసిన దాడులను తిరస్కరించడం వారి ద్వంద్వ వైఖరికి మరో ఉదాహరణ అని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. నిన్న కొత్త ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయం చెప్పారు. గురుద్వారాలు, కాన్వెంట్లు, దేవాలయాలు వంటి ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేసినందుకు పాకిస్తాన్ ను తీవ్రంగా విమర్శించారు. వాల్ స్ట్రీట్ జర్నల్ జర్నలిస్ట్ డేనియల్ పెర్ల్ దారుణ హత్యకు ప్రతికారంగా బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన కార్యాలయంపై మన సైన్యం దాడి చేసినట్లు భావించాలని ఆయన అన్నారు. ప్రస్తుత భద్రతా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని , కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్ లో రాకపోకలను నిలిపివేసినట్లు విదేశాంగ కార్యదర్శి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**సౌండ్ బైట్ ... విక్రమ్ మిస్రీ**

NSD

## MEA -SPL BRIEFING

గురువారం రాత్రి కశ్మీర్ లోని లేహ్ నుండి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల పాకిస్తాన్ దాదాపు 400 డ్రోన్‌లతో దాడి చేసిందని, భారత సాయుధ దళాలు ఈ డ్రోన్ లను కూల్చి వేశాయని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు . నిన్న న్యూఢిల్లీలో ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ...

**[S/B- SOFIA]**

పాకిస్తాన్ పెద్ద ఎత్తున వైమానిక చొరబాట్లు జరిపి మన దేశ వైమానిక, రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని తెలుసుకునే ప్రయత్నం చేసిందని తెలిపారు. ఆ దేశ డ్రోన్‌ల శిథిలాల ఫోరెన్సిక్ దర్యాప్తు జరుగుతోందని, అవి టర్కిష్ అసిస్‌గార్డ్ సోంగర్ డ్రోన్‌లని ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తోందని కూడా సోఫియా ఖురేషి తెలిపారు . కాగా, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ... పాకిస్తాన్ దాడికి ప్రతిస్పందనగా , ఆ దేశం లోని నాలుగు వైమానిక రక్షణ స్థావరాలపై భారత సాయుధ దళాలు డ్రోన్‌లను ప్రయోగించగా, వాటిలో ఒకటి AD రాడార్‌ను ధ్వంసం చేసిందన్నారు. పాకిస్తాన్ భారీ క్యాలిబర్ ఆర్టిలరీ తుపాకులు, సాయుధ డ్రోన్‌లను ఉపయోగించి నియంత్రణ రేఖ వెంబడి ఫిరంగి దాడులకు పాల్పడిందని , ఇందువల్ల భారత సైనిక సిబ్బంది కొందరు గాయపడ్డారని తెలిపారు. మన దేశ ప్రతీకార దాడుల్లో పాకిస్తాన్ సైన్యం భారీగా నష్టపోయిందని వ్యోమికా సింగ్ తెలుపుతూ...

**[S/B- వ్యోమికా సింగ్]**

NSD

## RAJASTHAN - PREPAREDNESS

రాజస్థాన్ లో సరిహద్దు ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తత దృష్ట్యా రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిన్న మధ్యాహ్నం జైపూర్‌లో ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర మంత్రివర్గం సమీక్షించింది. అనంతరం, ఉప ముఖ్యమంత్రి డాక్టర్ ప్రేమ్‌చంద్ బైర్వా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ , సరిహద్దు

జిల్లాల్లో వైద్య సన్నద్ధతతో పాటు , ఇంధనం, ఆహారం, ఇతర ముఖ్యమైన వస్తువులను నిల్వ చేస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ సరిహద్దులోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని , సరిహద్దు జిల్లాల్లో అనేక ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

NSD

**SITHARAMAN:**
దేశంలో అన్ని బ్యాంకులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సంఘటన, సంక్షోభం జరిగితే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని , బ్యాంకింగ్, ఆర్థిక సేవలకు అంతరాయం లేకుండా సేవలందించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు , బీమా కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు , CEOలతో జరిగిన సమావేశంలో , సవాలుతో కూడిన సమయాల్లో ఆర్థిక సుస్థిరతను కొనసాగించడానికి బ్యాంకింగ్, ఆర్థిక రంగం కీలక పాత్ర కలిగి ఉందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.
NSD

## PM - VETERANS ARMED FORCES

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న న్యూఢిల్లీలో సాయుధ దళాల ప్రముఖ విశ్రాంత సైనికాధికారులను కలు సుకున్నారు. వీరిలో మాజీ వైమానిక దళ అధిపతులు , సైనిక ప్రధానాధికారులు, నౌకాదళ ప్రధానాధికారులు, దేశానికి విస్తృతంగా సేవలందించిన ఇతర ప్రముఖులు ఉన్నా రు. ఈ సమావేశంలో , ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితిపై, వివిధ అంశాలపై నరేంద్రమోదీ వారితో విస్తృతమైన సంభాషణ జరిపారని అధికార వర్గాలు తెలిపాయి.
NSD

**GOVT AIRPORTS:**

ఈనెల 14 వరకు ఉత్తర , పశ్చిమ భారతదేశంలోని 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ప్రకటించింది. ఈ విమానాశ్రయాలలో అమృత్సర్ , చండీగఢ్, జమ్మూ, శ్రీనగర్, భుజ్, జామ్‌నగర్, జైసల్మేర్, పఠాన్‌కోట్, ఇతర ప్రధాన విమానాశ్రయాలు ఉన్నాయి. అంతే కాకుండా, ఢిల్లీ, ముంబై విమాన సమాచార ప్రాంతాలలోని ఎయిర్ ట్రాఫిక్ సర్వీస్ ( ATS) మార్గాలలో 25 సెగ్ మెంట్ లు కూడా మూసి ఉంటాయి.

NSD

**ASWNINI-RAILS**

భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ల దృష్ట్యా రై ళ్ల కార్యకలాపాల ఏర్పాట్లను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సమీక్షించారు. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలకు సహాయం అందించడానికి వివిధ ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకుని రైళ్లను నడపాలని వైష్ణవ్ రైల్వే అధికారులను ఆదేశించారు. సాధారణ రైళ్లతో పాటు , అవసరానికి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను కూడా నడపాలని వైష్ణవ్ సూచించారు.

NSD

## DRONES PAKISTAN

Drones have been sighted at 26 locations ranging from the Baramulla to Bhuj situated at the International Border and the Line of Control with Pakistan. These include suspected armed drones posing potential threats to civilian and military targets. According to Defence sources, the locations include Baramulla, Srinagar, Avantipora, Nagrota, Jammu, Ferozepur, Pathankot, Fazilka, Lalgarh Jatta, Jaisalmer, Barmer, Bhuj, Kuarbet and Lakhi Nala.

The Indian Armed Forces are maintaining a high state of alert, and all such aerial threats are being tracked and engaged using counter-drone systems. The situation is under close and constant watch, and prompt action is being taken wherever necessary. Citizens, living in border areas, are advised to remain indoors, limit unnecessary movement, and strictly follow safety instructions issued by local authorities. It said, there is no need for panic, heightened vigilance and precaution are essential.

Our correspondent reports that armed drones attempted to attack

border districts in Punjab, including Ferozepur, Amritsar, and Pathankot, but Indian defence forces successfully repulsed and neutralised the attempts. However, in Ferozepur, a house was damaged, and three family members were injured due to the attack, receiving burn injuries. They have been admitted to a government hospital and are reported to be safe. According to Ferozepur Police Chief Bhupinder Singh Sidhu, this was an isolated incident, with most attacks being effectively countered by the army.

<><><>

Pakistan had attempted infiltration at 36 locations from Leh to Sircreek on Thursday night by using around 400 drones. Indian armed forces shot down many of these drones using kinetic and non-kinetic means. In a special briefing in New Delhi, Colonel Sofiya Qureshi of Indian Army said that Pakistani army violated Indian airspace several times over the entire western border with the intention of targeting military infrastructure. She said, not only this, they also fired heavy caliber weapons along the Line of Control. She added that the purpose of such large-scale aerial intrusions was to test air defence systems and collect intelligence. She added that Forensic investigation of the wreckage of the drones is being done and initial reports suggest that they are Turkish Asisguard Songar drones.

**[S/B-COLSOFIA ON TURKISH DRONES - 35 SECS ]**

Wing Commander Vyomika Singh informed that in response to the Pakistani attack, Indian armed drones were launched at four air defence sites in Pakistan and one of the drones was able to destroy an AD radar. She said, Pakistan also carried out artillery shelling across the Line of Control using heavy-calibre artillery guns and armed drones which resulted in some losses and injuries to Indian army personnel. She added that Pakistan army also suffered major losses in Indian retaliatory fire. Wing Commander Vyomika Singh pointed out that Pakistan did not close its civil airspace despite launching an unprovoked drone and missile attack on the evening of 7th May. She criticised Pakistan for using civil airlines as a shield.

**[S/B-VYOMIKA SINGH -DRONES - 38 SECS ]**

Briefing media on the occasion, Foreign Secretary Vikram Misri underlined that the denial of the attacks that Pakistan carried out is yet another example of their duplicity. He slammed Pakistani side for targeting and shelling places of worship, including Gurdwaras, convents, and temples, calling it a new low, even for Pakistan. He said that the strike on the headquarters of Jaish-e-Mohammed in Bahawalpur is a fitting response to the brutal killing of Wall Street Journal journalist Daniel Pearl who was killed

brutally. Replying to a query, Foreign Secretary informed that in view of the existing security scenario, the services of the Kartarpur Sahib Corridor have been suspended till further directions.

<><><>

The Airports Authority of India (AAI) has announced the temporary closure of 32 airports across northern and western India for all civil flight operations till the 14th of this month. The affected airports include major locations such as Amritsar, Chandigarh, Jammu, Srinagar, Bhuj, Jamnagar, Jaisalmer, Pathankot and others. Additionally, 25 segments of Air Traffic Service (ATS) routes within the Delhi and Mumbai Flight Information Regions will also be closed during this period.

<><><>

Union Minister for Finance and Corporate Affairs Nirmala Sitharaman has directed all banks to remain fully alert and prepared to deal with any eventuality or crisis, ensuring uninterrupted access to banking and financial services In a meeting with the managing directors and CEOs of public and private sector banks and insurance companies, the Minister stressed the critical role of the banking and financial sector in ensuring economic stability during challenging times.

<><><>

Railway Minister Ashwini Vaishnaw reviewed the arrangements made for rail operations in view of escalation between India and Pakistan. Mr Vaishnaw directed the railway officials to coordinate with various government agencies and operate trains to help the people in the border areas. He said, along with regular trains, special trains should also be operated as per requirement.

## RAJASTHAN - PREPAREDNESS (V/C)

The Rajasthan state Cabinet meeting was held in Jaipur this afternoon under the chairmanship of Chief Minister Bhajanlal Sharma in view of the tension in the border areas. The state cabinet has reviewed the preparations being made in the border areas of the state. After the meeting, Deputy Chief Minister Dr. Premchand Bairwa told mediapersons that medical, fuel, food and other essential items are being stored in the border districts. In view of the situation on the international border, many precautionary measures are being taken in the border districts. Our correspondent reports that there will be a blackout from evening to morning in Barmer, Jaisalmer, Bikaner, Phalodi, Jodhpur and Sri Ganganagar till further orders.

**<>JITENDRA DWIVEDI/ JAIPUR/MAIL/1927 HRS**